# దిక్సాధన

గృహ నిర్మాణకార్యమునందు దిక్సాధన ప్రథమ కర్తవ్యము. ఎందుచేత అనగా 'గృహవేదిక/పునాది' అనగా యొక్క దృఢత్వము, ఇంటికి కావలసిన వెలుతురు, గాలి, గృహ సౌందర్యము మొదలగు విషయములు ఈ దిక్సాధన పైననే ఆధారపడియున్నవి. అందుచేతనే యముడు విశ్వకర్మ మొదలగు శిల్పఋషులు దిక్సాధన యొక్క అవసరమును నొక్కి చెప్పియున్నారు. ఈ క్రింది శాస్త్ర వచనమును గమనించాలి.

**"ప్రాసాదే, సదనేళిందే ద్వారే కుండే విశేషత: దిక్మూఢే కునాశస్యాత్ వక్రే దారిద్ర్యమాదిశేత్"**

అని వివరింపబడినది. అనగా గృహనిర్మాణ స్థలము యొక్క నాలుగు దిశల యందలి సరిహద్దు సూత్రముల వక్రము అనగా వంకరలు లేకుండ ఆయా దిక్కులకు అభిముఖముగ నుండవలెను. అట్లు లేనియెడల కులనాశన మగునని భావము.

ఈ దిక్సాధన యందొక సాంకేతిక రహస్యము ఇమిడియున్నది. మనము నివసించుచున్న భూగోళమునకు రెండు ధృవక్షేత్రములున్నవి. అందు మొదటిది ఉత్తరధృవము, రెండవది దక్షిణధృవము. ఈ రెండు ధృవక్షేత్రములయందు ఊహాతీతమగు అయస్కాంత శక్తి ఇమిడియున్నది. ఈ ధృవముల నుండి అయస్కాంత వలయములు భూగోళమునంతను చుట్టి ముట్టి ప్రవహించుచున్నవి. ఈ అయస్కాంత క్షేత్రమునుండి విడుదలయగుచున్న అయస్కాంత తరంగముల ప్రభావము మానవజీవితములపై అమితముగా ప్రసరించుచున్నదనినేటి విజ్ఞానవేత్తలుకూడా అంగీకరించుచున్నారు.

మరియొక గమనిక: ఈ భూగోళమునకు ఎన్నో కోట్ల మైళ్ళు దూరమున ఉత్తరాకాశమునందు సర్వకాలము యందు, ఒకేచోట అచలముగా నిలిచియున్నట్లు మనకు కనుపించక కనుపించు ధృవ నక్షత్రమునకును ఈ భూగోళముయొక్క ఉత్తర ధృవక్షేత్రమునకు అనూహ్యమగు విడదీయరాని సంబంధమున్నది. భూమండలము తన చుట్టు తాను తిరుగుచూ సూర్యుని చుట్టును ఒక నిమిషమునకు 1100 మైళ్ళు వేగముతో పరిభ్రమించుచున్నది. ఇంతటి మహా వేగముతో ఈ భూగోళము ఆకాశమునందు బంతివలె తేలియాడుచు పరిభ్రమించుచున్నను ధృవుడు తన ఆకర్షణతో భూగోళముయొక్క ఉత్తరధృవము ఒడిసిపట్టి కదలనీయకున్నాడు. ఇదియొక ఆశ్చర్యకరమగు సృష్టి వైచిత్రి.

ఇంతటి మహత్తరమగు ధృవాకర్షణ శక్తికి లేదా అయస్కాంత తరంగ ప్రవాహములకు సమాంతరములుగా గృహ భవనాది నిర్మాణములు జరగనిచో అట్టి గృహ భవనాదులు మహాశక్తి సంపన్నములైన అయస్కాంత తరంగ ప్రవాహముల తాకిడిని తట్టుకోలేక అచిరకాలమునందే నిర్వీర్యములై శక్తిని కోల్పోయి శిథిలావస్థకు రాగలవు. ఈ సాంకేతిక రహస్యమును విశ్వ కర్మాది మహర్షులు శాస్త్ర వచనములు యందు ఇమిడ్చి గృహనిర్మాణ దిక్మూఢము నిషేధించినారు.

ఈ దిక్మూఢమునందు విమర్శింపవలసిన విషయము గృహమునకు అవసరమగు గాలి, వెలుతురు. దిక్మూఢము గల గృహమునందు సూర్య కిరణ ప్రసారము సవ్యమార్గమున జరుగదు. అట్లే ఆరోగ్యకరమగు

(Contd...2 of 2)

'మలయానిలము' అనగా దక్షిణదిశనుండి వీచుగాలియు దిక్మూఢముగల ఇంటికి కరువైపోగలదు. ఈ విధముగ సరియగు వాయుప్రసారము వెలుతురు లోపించిన ఇండ్లయందు నివసించువారు ఆరోగ్యము చెడి అల్పాయుష్కులగుదురు.

ఈ విషయాన గమనింపవలసిన మరియొక విషయము నిర్మాణ సౌందర్యము. ఈ దిక్సాధన ననుసరించి ఒకే పద్ధతిలో వరుసతప్పక నిర్మించు గృహపంక్తులు గ్రామ నగరాదుల శోభను ఇనుమడింపజేయును. అడ్డదిడ్డముగా ఒక క్రమబద్ధముకాని నిర్మాణములు వెలుతురు, గాలి సక్రమముగా ప్రసరించుటకు అవరోధము కాగలవు. అందుచేతనే సమస్త వాస్తు శాస్త్రములయందు దిక్సాధన గృహ, గ్రామ నగరాది నిర్మాణముల యందు ముఖ్య కర్తవ్యముగా ఆదేశింపబడినది.

ఈ దిక్సాధనమును గూర్చి ఆధునికులు 'దిగ్మూఢే కులనాశశ్యాత్' అను ముని వాక్యమునకు తెలుగుసేత 'దిక్కులేని యింట దిక్కులేదు' అని చక్కగా ప్రచారము చేసియున్నారు. దిక్కు అనగా తూర్పు, పడమర, దక్షిణము, ఉత్తరము అను నాలుగు ప్రధానమగు దిశలు, ఈ దిక్కులు సరిగాలేని యింటి యందు 'దిక్కు' అనగా సంరక్షకుడు లేక యజమానుడు అదవా ఆదరించు వాడు మనజాలడని భావము. కాబట్టి గృహసౌధ హర్మ్యాది సమస్త నిర్మాణ కార్యములయందు 'దిక్సాధన' మొదటి కర్తవ్యమని తెలియదగును.

ఈ రోజులలో దిక్సాధన అనేది (దిక్సూచి) సహాయమున సాధింపబడుచుండుట సామాన్యమైన విషయమున. పూర్వకాలంలో రాత్రి యందు ధృవ నక్షత్రమును గుర్తించ సూత్రమును బట్టి దిక్సాధన చేసెడివారు. ఈ రెండు పద్ధతులును సరియైనవే. కాని ప్రస్తుత కాలమున ఈ రెండు సూత్రముల మధ్య కొంచెం తేడా కనిపించుచున్నది. అవి ఏమిటంటే ఆయన బిందువు ననుసరించి కొద్దికొద్దిగా జరుగుచున్నది. ఆ అయనబిందు చలనము ననుసరించి ఆకాశ ధృవ క్షేత్రమునకు భూధృవ క్షేత్రమునకు భేధము అధికము కాగలదు. మనము భూగోళమునందు నివసించుచున్నాము. కాబట్టి భూధృవమునకు సరిపడు దిక్సూచీ యంత్ర సహాయమున దిక్సాధన చేయుట శ్రేష్ఠమని గ్రహించాలి.

సేకరణ……

**భవదీయుడు**
Dr. N. Maheshchhander Bharadwaaj
An Ordinary Indian Civilian
M.A.(Astrology) PSTU
MA (Vedic Astrology) OU
PGD(JV)PSTU
MV, AF, New Delhi,
Doctorate in Palmistry, JVV
University, Omkareshwar (MP)
BC,VV, Mumbai,
Hyderabad
Mobile: 9989765926